# విలేకరులు కావలెను


## సూర్య దినపత్రికలో పనిచేయుటకు

ఏన్కూరు, కూసుమంచి రూరల్, మధిర రూరల్, సత్తుపల్లి రూరల్, వేంసూరు కు విలేకరులు కావలెను.

వివరాలకు : పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బ్యూరో
సెల్: 9182039525



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 20, మే 2024


# జగమెరిగిన 'సత్యం'లా...




2 లో..

- టన్నులు ,టన్నులు దారి 'మళ్లీ'చేస్తారు.
- పట్టుబడిన జంకూ లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్నారన్నది జగమెరిగిన "సత్యం"
- ఆంద్రా సరిహద్దులో అక్రమ వ్యాపారం
- సందుకో స్మగ్లర్ తో 'సత్సం' సంబందాలు
- పోలీసులు పట్టుకున్నా వెరవని వైనం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ,ఎన్.టి.ఆర్ జిల్లా,ఈర్లపాడు మండలంలో గల జయంత్ అనే గ్రామం వైపే జగమెరిగిన 'సత్యం' లా కోటా బియ్యం తరలిపోతున్నాయని, ఆరోపిస్తున్నారు నియోజకవర్గంలోని కల్లూరు,పెనుబల్లి,వేంసూరు మండలాల ప్రజలు. పేదలకందాల్సిన బియ్యాన్ని టన్నులు,టన్నులు అయా మండలాల సరిహద్దుల నుండి దర్జాగా దారి "మళ్లి"స్తున్నాడని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# మల్లన్న కోసం మార్నింగ్ వాక్

మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించండి.
ఎంఎల్ఏ డా.మట్టా



2 లో..



## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు
# కేటీఆర్ రాక

2 లో..



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్..**
భారత రాష్ట్ర సమితి(బిఆర్ యస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు నేడు సోమవారం ఉమ్మడి ఖమ్మం నగరంలో జరిగే సమావేశంలో పాల్గొంటారని ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జి ఆర్ జేసీ కృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజి సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తా...!

- మాటలు చెప్పడం నాకు తెలీదు
- మీ ఇంటి పెద్ద కొడుకుగా ఉండి... మీ కష్ట సుఖాలను పంచుకుంటా..!
- రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధి చేకూరుస్తా
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ద అందించడమే నా లక్ష్యం
- ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి
- ఖమ్మం రూరల్ మండలంలో విస్తృత పర్యటన

2 లో..



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్** ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా తాను ఉంటానని.. మాటలు చెప్పడం కాదని.. అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చేసి చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# జగమెరిగిన 'సత్యం'లా

కల్లూరు,వేంసూరు,పెనుబల్లి మండలాలను అడ్డాగా చేసుకున్న ఈ రేషన్ మాఫియా సందుకో స్మగ్లర్ తో 'సత్యం'సంబంధాలు కొనసాగిస్తూ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి రవాణా చేస్తున్నారని, అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు పోలీసు అధికారులు అనేక చర్యలు తీసుకున్న రేషన్ మాఫియా అక్రమ రవాణాని , ఈ అన్నదమ్ములు మాత్రం అసలు ఆపటం లేదని ఆరోపిస్తున్నారు.రేషన్ బియ్యం పక్కదారిపట్టకుండా ఎన్ని సంస్కరణలు తెచ్చిన. సాంకేతిక పరిజ్ఞానాన్ని దగ్గరగా ఉపయోగించినాఫలితం లేకుండాపోతోందని, సరైన నిఘా లేకపోవడం, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ అక్రమ దందా దర్జాగా సాగుతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టణ, గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించడానికి ఏజెంట్లను నియమించుకున్న ఈ సోదర ద్వయం రూ.10 కి రేషన్ బియ్యాన్నికొనుగోలు చేపిస్తున్నారని, లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ఆంధ్రరాష్ట్రానికి ,అక్కడి నుండి కాకినాడ,యానా తదితర ప్రాంతాలకు తరలించి రూ.23నుంచి రూ.28 వరకు విక్రయించి కాసులు చేసుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ముందుగా ఆయా మండలాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని అవకాశాన్ని బట్టి రాత్రుళ్ళు ,తెల్లవారు జామున దారి 'మళ్లి'స్తున్నారని , తెలుస్తుంది. తెల్లవారు జామున 3 గంటల నుంచి ఉదయం వరకు అక్రమ రవాణాకొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలుబహిరంగానే చర్చించుకోవడం విశేషం. తెల్లవారుజామున పూర్తిగా చెక్కింగ్ లేకపోవడం, దానికి తోడు వీరి సమాచార వ్యవస్థ బలంగా ఉండటంతో ఎవరి కంటా పడకుండా దొంగతనాన్ని సైతం 'సత్యం' గానే చేస్తున్నారని,వీరికి పూర్తి అండగా కొందరు రేషన్ డీలర్లు ఉంటున్నారని ,వీరిని పట్టుకుంటే వారి బండారం బయటపడుతుందనే ఉద్దేశ్యంతో డీలర్లే ఎస్కార్ట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు డీలర్ పాయింట్ల చుట్టు పక్కల గలవ యువత ఆరోపిస్తుంది.ఈ మధ్య కాలంలో ఓ డీలర్ పాయింట్ నుండి బియ్యాన్ని తరలిస్తుండగా గమనించిన యువత వాహనం వెంట పడటంతో రేషన్ బియ్యాన్ని దారి మధ్యలో వదిలేసి వాహనంతో పారిపోయారని,యువత విషయాన్ని 100కు డయల్ చేసి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.సదరు డీలర్ విషయం బయటకు రాకుండా గోప్యంగా ఉంచేలా పెద్దలతో రాయభారం నడిపినట్లు తెలిసింది.ఈ విధంగా డీలర్లే కొమ్ము కాస్తుండటంతో ఇరువురి అక్రమార్జన మూడు పూవ్వులు, ఆరుకాయలుగా విరాజిల్లుతోందని తెలుపుతున్నారు.

అంతేకాకుండా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న దళారులను, వ్యాపారులను అధికారులు అదుపులోకి తీసుకుని జరిమానాలతో సరిపెడుతున్నారని,కఠిన చర్యలు తీసుకోవడం లేదని, కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినా ఇట్లే బెయిల్ పై వచ్చి తిరిగి అక్రమమార్గాన్ని ఎంచుకుంటున్నారని,పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగిస్తేనే పేదల బియ్యం పక్కదారి పట్టకుండా ఉంటుందంటున్నారు.

**దాడులు చేస్తున్నా ఆగని అక్రమ రవాణా**

స్థానిక పోలీసులు,జిల్లా నుండి టాస్క్ పోర్స్ టీంలు దాడులు చేస్తూ అక్రమ రేషన్ బియ్యాన్ని అడ్డుకొంటున్నప్పటికీ అక్రమ దందా ఆగడం లేదని, అధికారులు రేషన్ బియ్యం అక్రమ రవాణా పై నిఘా పెడుతూ, క్వింటాళ్ల కొద్ది స్వాధీనం చేసుకుంటున్నారని. జిల్లా కేంద్రంతో పాటు మండలాలకు రాష్ట్ర సరిహద్దులుగా ఉన్న ప్రాంతాలైన చిన్నకోరుకొండి, ఎర్రబోయినపల్లి,తాళ్ళూరు వెంకటాపురం, పెనుబల్లి మండలంలోని ముత్తగూడెం,సుబ్బాయిగూడెం ,మర్లకుంట, కె.జీ మల్లేలా,వెంకటాపురం,కుంచపర్తి,అమ్మపాలెం,సత్యానారాయణపురం, రామన్నపాలెం తదితర గ్రామాల నుండి తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని అయినా మాఫియా ఆగడాలు ఆగటం లేదనేది జగమెరిగిన 'సత్యం'

**అక్రమార్కులకు రాచమార్గంసరిహద్దు గ్రామాలు**

నియోజకవర్గంలోని అయా మండలాల్లో గల వివిధ ప్రాంతాలలో సేకరించిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు రాష్ట్ర ,మండల సరిహద్దులైన చిన్నకోరుకొండి, ఎర్రబోయినపల్లి,తాళ్ళూరు వెంకటాపురం, పెనుబల్లి మండలంలోని ముత్తగూడెం,సుబ్బాయిగూడెం ,మర్లకుంట, కె.జీ మల్లేలా,వెంకటాపురం,కుంచపర్తి,అమ్మపాలెం,సత్యానారాయణపురం, రామన్నపాలెం గ్రామాల నుండి బొలేరో, ఆటో,ద్విచక్ర వాహనాలలో తరలిస్తున్నారని. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని ,సత్తుపల్లి నియోజకవర్గం లోగల కల్లూరు,పెనుబల్లి,వేంసూరు మండలంలోని పలు గ్రామాలు అక్రమార్కులకు రాచమార్గాలుగా మారటంతో గుట్టు చప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని దారి "మళ్లి"స్తున్నారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తా...!



ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్ళపాడు, తీర్థాల , మద్దివారి గూడెం, పోలిశెట్టి గూడెం, తనగంపాడు, గూడూరుపాడు, కాచిరాజుగూడెం, వెంకటాయపాలెం, తదితర గ్రామాల్లో మీ చెంతకే శీనన్న కార్యక్రమం పేరుతో పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పర్యటించారు.

మంత్రి దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యల్లో కొన్ని రెడ్డిపల్లి గుట్టపై ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి. కొత్తగా కరెంట్ స్తంభాలు వేయాలి. కాలనీలో సీసీ రోడ్లు పోయాలి.పల్లెగూడెం బుడగ జంగాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాస్తా డ్రెయినేజీ సమస్య లేకుండా చూడాలి పోలేపల్లి, గోళ్లపాడు వీధుల్లో సీసీ రోడ్లు పక్కా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలి.

**నేనెప్పుడూ ప్రజలతోనే ఉంటా**



తాను ప్రజల మనిషినని.. ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాల పర్యటన చేపట్టడం ఆలస్యమైందని అన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు లబ్ధి కలిగేలా చూస్తామని అన్నారు. ప్రజల దీవెనలతోనే పాలేరు ఎమ్మెల్యే గా గెలిచానని, రాష్ట్ర మంత్రి అయ్యానని అన్నారు. శీనన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ.. అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు మద్ది వీరారెడ్డి, కేతినేని వేణు గుడిచుట్లా వెంకన్న మద్ది మల్లారెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, వీరేల్లి అప్పారావు, సిపిఐ నాయకులు పుచ్చకాయల కమలాకర్ లింగ వెంకటనారాయణ, అజ్మీర రామ్మూర్తి బండి ఉపేందర్ బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, శ్రీనివాస రావు, భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కూర్మా రావు, మద్ది కిషోర్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్ నాయక్, ఖమ్మం రూరల్ యూత్ నాయకులు కుక్క మునేశ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న కోసం మార్నింగ్ వాక్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టబద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న జర్నలిస్ట్ ,తీన్మార్ మల్లన్న గెలుపు కోసం సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం మార్నింగ్ వాక్ లో పట్టబద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. పట్టణంలోని జలగం వెంగళరావు డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తున్న వారిని కలుసుకుని ప్రచారం నిర్వహించారు. గతం లో %దీ=ూ% పార్టీ అవినీతి పై తీన్మార్ మల్లన్న చేసిన పోరాటాన్ని ఓటర్లకు వివరించారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి మల్లన్న వారదిగా ఉంటాడని,మల్లనకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, పట్టణ కౌన్సిలర్లు పద్మజ్యోతి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గాదే చెన్నారావు,పింగళి సామేల్,కమల్ పాషా,దొడ్డాకుల గోపాలరావు,జీవన్, టోపి శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు కేటీఆర్ రాక

ఆదివారం యస్ బి ఐ టీ కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.శాసనమండలికి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు కేటీఆర్ వస్తున్నారని వివరించారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా విద్యావంతులు, ఉత్సాహవంతులు ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్నారని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నేడు సాయంత్రం 4.00 గంటలకు ఖమ్మంలోని యస్ బి ఐ టీ కాలేజీ ప్రాంగణంలో పట్టభద్రులతో జరిగే సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడతారు అని, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు , ఎంపీ లు నామా నాగేశ్వర రావు , వద్దిరాజు రవిచంద్ర , ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారని వివరించారు.

## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మాణం

**శ్రామిక వర్గ పోరాటమే నూతన సమాజం వైపు పురోగమనం కు మార్గం వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు.**



వైరా. సూర్య రూరల్ న్యూస్: అమరజీవి ఆదర్శ రాజకీయ నేత సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేపట్టాలి అని, శ్రామిక వర్గ పోరాటమే నూతన సమాజం వైపు పురోగమనం కు మార్గం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు,ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో దక్షిణ భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాత, పార్లమెంటు లో తొలి ప్రతిపక్ష నేత సుందరయ్య 39 వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ భారత దేశం లో వ్యవసాయ కూలీలు కోసం సంఘం ఏర్పాటు చేసి వర్గ పోరాటం నిర్వహించారు అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షం గా నాయకత్వం వహించారు అన్నారు , ప్రజా సంఘాల విస్తరణ లో సుందరయ్య కృషి అమోఘం అన్నారు, ప్రస్తుతం భారత దేశం లో వామపక్షం ఎదురుకుంటున సవాల్ సుందరయ్య ఆచరణ నుంచి నేర్చుకోవడం, అధ్యయనం ద్వారా సమాజ వైరుధ్యాలను పరిశీలన చేసి పరిష్కారం కోసం సమగ్ర విధానం తో ముందుకు సాగటం మినహా మరో మార్గం లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు,కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపిపి బొంతు సమత, మల్లెంపాటి రామారావు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, ఎస్ కె జమాల్, మందడపు రామారావు, పారుపల్లి శ్రీనాథ్,పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు అనుమోలు రామారావు, గుమ్మా నరిసింహరావు,సంక్రాంతి పురుషోత్తం, రాచ్చభంట్టి బద్రిన్న, మాడపాటి మల్లిఖార్జున్, కొంగర సుధాకర్, పాషా, చిత్తారు మురళి , దేవభక్తిని నరిసింహారావు నారికొండ అమరేంద్ర, ప్రేమ్ కుమార్ పుప్పాల నాగరాజు, మాడపాటి రామారావు, వెంకట్ మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
సోమవారం 20, మే 2024

# మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ తో బీఆర్ఎస్‌కు నష్టం



**డబ్బుల కోసం బ్లాక్‌మెయిలింగ్ చేశాడు..**
**ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్**
**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే19)మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తో వైరా నియోజవర్గంలో బీఆర్ఎస్‌కు తీవ్రనష్టం జరుగుతుందని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్ విమర్శించారు.ఆదివారం సింగరేణిలో విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తప్పుడు నివేధిక ఆధారంగా వైరా సీటు పొందిన మదన్‌లాల్ ఆయన వైఖరి మూలంగా ఓడిపోయారన్నారు.2014లో సీపీఎంలో ఉన్న మేము వైఎస్‌సీపీ అభ్యర్థిగా మదన్‌లాల్ వైరాలో నిల్చుంటే గెలుపుకు కృషి చేశామని,గెలిచిన తర్వాత గెలుపుకు కృషి చేసిన మాపై,ఇతర నేతలపై కేసు పెట్టించి ఇబ్బందులకు గురిచేశారన్నారు.తనను ఎమ్మెల్యే చేసి రాజకీయ బిక్షపెట్టిన నేత నేటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నే మోసం చేసిన ఘన చరిత్ర మదన్‌లాల్ కు ఉందన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గ్రూపులను ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరికి సమప్రాధాన్యత ఇచ్చారన్నారు. మదన్‌లాల్ సూచించిన వ్యక్తి జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ,ఎంపీటీసీ పదవులను ఇచ్చారని గుర్తుచేశారు.మదన్‌లాల్ మాత్రం వైరా నియోజవర్గంలో గ్రూపులను ప్రోత్సహించి పార్టీని నాశనం చేశారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికలలో డబ్బుకోసం ఎంపీ అభ్యర్థిని సైతం బ్లాక్ మెయిల్ చేయటానికి పూనుకున్నాడని దానికి సంబంధించి ఆధారాలు ఉన్నాయని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికలలో డబ్బు రాబట్టుకోవటానికి ప్రయత్నాలే తప్ప పార్టీ అభ్యర్థి విజయానికి ప్రచారం చేసిన దాఖలాలు లేవన్నారు.తన తప్పులను కప్పిపుచ్చుకోవటానికి పార్టీకోసం కష్టించే వారిపై తన బాకాలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌ను సస్పెండ్ చేస్తేనే నియోజవర్గంలో బీఆర్ఎస్‌కు పునర్‌వైభవం వస్తుందని,వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని కేసీఆర్, కేటీఆర్‌లను కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జీగా నియమితులైన లాకావత్ గిరిబాబు తెలంగాణ ఉద్యమంలో చురుకురుగా పాల్గొని, ప్రభుత్వ ఉపాధ్య వృత్తిని వదులుకొన్నారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ లో చేరిన లాకావత్ గిరిబాబు నేటి వరకు పార్టీ కోసం పని చేస్తున్నాడని తెలిపారు. లాకావత్ గిరిబాబును ఎమ్మెల్సీ ఎన్నికలకు వైరా నియోజవర్గ ఇంచార్జీ నియమిస్తే దానిని తప్పుపట్టటం అవివేకమన్నారు.ఈ సమావేశంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్,మాజీ సర్పంచ్‌లు బానోత్ కుమార్,మాలోత్ కిషోర్,ఆంగోత్ మత్రు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి వేడుకలు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్**



:-దేశంలో విప్లవ సాధనకు మార్గాన్ని వ్యూహాన్ని నిర్దేశించి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నేపథ్యంలో నాయకత్వం వహించి ఆనాటి ప్రజల పోరాటాల చరిత్రను నమోదు చేసి భవిష్యత్తు తరాలకు అందించిన పోరాటయోధుడు కామ్రేడ్ స్వర్గీయ సుందరయ్య అని పేర్కొన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం కామ్రేడ్ స్వర్గీయ రామ్ శెట్టి పుల్లయ్య భవనం నందు సుందరయ్య చిత్ర పటానికి మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల సిపిఎం పార్టీ కార్యాలయం నందు సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా శాసన సభ్యునిగా చట్ట సభలలో ప్రజా సమస్యల పట్ల లోతైన చర్చ జరిపి చట్ట సభలను వర్గ పోరాటాలకు ఏ రీతిగా ఉపయోగించు కోవాలో చూపిన నాయకులు సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సగు ర్తి సంజీవరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,దూదిగం బసవయ్య, శ్యామలరావు,సుబ్బారెడ్డి,గొల్ల పూడి కోటేశ్వరరావు,నల్లమోతు హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మూడు కుట్టుమిషన్లు వితరణ

వైరా.సూర్యమేజర్ న్యూస్:మహిళలకు ఉపాధి కల్పన లో భాగంగా మూడు కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని వాటి ద్వారా జీవనోపాధికి కావాల్సిన ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తద్వారా వారి యొక్క బావి భవిష్యత్తు నిర్మాణానికి బాటలు ఏర్పరచుకోవాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు దాతృత్వంతో బానాపురం, వైరా తాడిపూడికి చెందిన మహిళలకు 21 వేల రూపాయలు విలువ చేసే 3 కుట్టు మిషన్లు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు లయన్ చౌడవరపు భద్రి నారాయణ, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, కొమిరిశెట్టి శ్రీధర్, జి.నాగేశ్వరరావు, బండారు రామారావు మహిళలు తదితరులు పాల్గొనినారు.



## కుందా సావిత్రి సేవా సమితి ఉచిత హెూమియో హాస్పిటల్ కి మైక్ సెట్ వితరణ



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కుందా సావిత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నడపబడుతున్న హెూమియో క్లినిక్ కు మధిర మండలం ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శైలకుమారి, మూర్తి దంపతులు మైక్ సెట్ వితరణ చేశారు. మధిర బైపాస్ రోడ్ లో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న కుందా సావిత్రి ఉచిత హెూమియో హాస్పిటల్ నందు ఎన్నో రుగ్మతలకు అనారోగ్య సమస్యలకు మందులు ఉచితంగా అందిస్తూ సేవ చేస్తున్న హెూమియో క్లినిక్ భవన నిర్మాణ దాత కుందా కోటేశ్వరావు కుమారుడు కుందా నాగభూషణంకి ఆదివారం సదరు మైక్ ను అందజేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలు, వాలంటీర్ల సహకారంతోనే ఉచిత హెూమియో హాస్పిటల్ నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ అవసరాలకు సకాలంలో స్పందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, హాస్పిటల్ నిర్మాణదాత కుందా నాగభూషణం, హెూమియో హాస్పిటల్ నిర్వాహకులు కిలారు కామేశ్వరరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, కడియాల కుటుంబరావు, వాలంటీర్లు షేక్ ఫరీదు, చేడే శ్రీనివాస్, మోహన్, సుగ్గల రామకృష్ణారావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చేడే సతీష్, బాచి తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ లోవైభవంగా గంగమ్మ జాతర



వైరా .సూర్య మేజర్ న్యూస్:వైరా రిజర్వాయర్ వర్షాలతో తొందరగా నిండి ఎప్పుడు కళకళలాడాలని, వైరా చెరువు ఆయకట్టు రైతులు మరియు మత్స్యకారుల చేపల వేట త్వరలో కొనసాగాలని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వైరా మత్స్యకారుల లిఆధ్వర్యంలో ఆదివారం వైరా చెరువు కట్ట దగ్గర ఉన్న గంగమ్మ గుడి దగ్గరికి వెళ్లి గంగమ్మకు సారె సమర్పించి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మత్స్యకారులు బడ్డీకొట్టు సైదులు, బస్వాపురం ఖాదర్, బోయినపల్లి వెంకటేశ్వర్లు, చెరుకు సీతారాములు, వసంత కృష్ణ, మోటపోతుల భద్రాచలం తదితరులు మత్స్యకారులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ నూతనఅధ్యక్షునిగా చింతలపూడి నియామకం

**కార్యదర్శిగా అబ్బూరి రమేష్.**





వైరా.సూర్యమేజర్ న్యూస్ లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర అధ్యక్షతన స్థానిక బాలాజీ టవర్స్ నందు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం నిర్వహించి 2024-25 లయన్ స్టిక్ సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొల్ల రాంబాబు, కార్యదర్శిగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా మరికంటి రాంగోపాల్, ఏకగ్రీవంగా ఎన్నికకాగా కార్యక్రమంలో పాల్గొన్న ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపమురళీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా మరింత పేరు తీసుకు రావాలని అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేల కృషి చేయాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బురీ రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కొల్ల రాంబాబు చింతనిప్పు వెంకటయ్య, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ,నూకల ప్రసాద్, నూకల వాసు, రాయపూడి వెంకటేష్ ,చెరుకూరి శ్రీనివాసరావు, దావులూరి నాగేశ్వరరావు, పులి కృష్ణార్జునరావ్, రంగా రమేష్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శం



**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ రావు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రావుల రాజబాబులు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలగానిపాడు గ్రామంలోని భూస్వామి కుటుంబంలో జన్మించాడని,సుందర రామ్ రెడ్డి పేరును , కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గా మార్చుకుని, గ్రామంలో కుల వివక్ష లేకుండా గ్రామ మొత్తాన్ని సహపంక్తి భోజనాలు పెట్టి ప్రజలను చైతన్యం చేసి ,ప్రజా ఉద్యమాలు నడిపినటువంటి వ్యక్తి కామ్రేడ్స్ సుందరయ్యని కొనియాడారు. కుటుంబ పరంగా వచ్చిన ఆస్తిని పేదలకు పంచి ఎందరికో ఆదర్శంగా నిలిచి గొప్ప మానవతావాది కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ముందుండి నిజాం కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపాడని, సిపిఎం పార్టీ కార్యకర్తలు సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ ,మండల నాయకులు మోరంపూడి వెంకట్రావు, వేపులపాటి కుమారస్వామి, జగన్నాథం, వేలాద్రి, బడే మియా, సైదా, కాకాని శ్రీను,శ్రీనివాసరావు, నారాయణ, నగేష్, వెంకటేశ్వరావు, మహిళా సంఘం నాయకులు కవిత పుష్ప, సత్యవతి, బసవమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన ను విజయవంతం చేయాలి

**రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేటీఆర్ ప్రచారం**

**సేవ చేయాలని వచ్చిన రాకేష్ రెడ్డి ని ఆశీర్వదించాలి**

**బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం, సూర్య ప్రతినిధి : ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్ సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలను, నాయకులను, పట్టభద్రులను కోరారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్ లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో జరిగే నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడతారని చెప్పారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజ్ లో జరిగే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను



కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లో కి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ని గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్ట పడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, అన్ని రంగాల్లో ని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు.

## అభి వాన జల్లులో తడిసే..

**– వర్షంలోనూ మంత్రి పొంగులేటి ప్రసంగం, గొడుగు తీసుకొని జనాలతో మమేకం**

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

పొంగులేటి శీనన్న అంటే జనాలకు అమిత అభిమానం. ఆయన ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తారు. మాటలోను, ఆచరణలోను వారికి ఇచ్చే ప్రాధాన్యం అలాంటిది మరి. ఆదివారం గూడూరు పాడు లో గ్రామస్తులతో సమావేశానికి రాగా.. చిరుజల్లు మొదలై.. క్రమంగా వాన పెరిగింది. అయినా.. ఆ వర్షంలో తడుస్తూనే మంత్రి పొంగులేటి ప్రసంగించారు. తనకోసం వచ్చి.. ఎదురుచూస్తున్న గ్రామస్తులను నిరుత్సాహపరచకుండా.. వారి అభిమాన జల్లులో తడిసి..మురిశారు. అనంతరం గొడుగు పట్టుకుని.. స్వయంగా జనాల వద్దకు వెళ్లి.. ఆప్యాయంగా పలకరించి, కరచలనాలు చేశారు. మీరు గ్రేట్ శీనన్నా..అంటూ అంతా ఆనందంతో ఉప్పొంగారు.



## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి



తల్లాడ సూర్య మెజర్ న్యూస్:- ప్రజలే ప్రాణంగా, ఉద్యమమే ఊపిరిగా, ఆత్మీయ గీటురాయిగా, ఆదర్శానికి ఆకారంగా, కడదాకా నడియాడిన కమ్యూనిస్టు వైతాళికుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర మాట్లాడుతూ ఈ దేశం కోసం కుటుంబాలను ఆస్తులను లెక్కచేయకుండా ప్రజల కోసం విశ్రాంతి లేకుండా కష్టపడిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన రెడ్డి కుటుంబంలో పుట్టి కూడా నాకు కులాలు,మతాలు ఏమి అంటగట్ట వద్దు అని నా పేరు కామ్రేడ్ సుందరయ్య అని నన్ను అందరూ కూడా సుందరయ్య అని మాత్రమే పిలవాలని కులాన్ని సైతం మతాన్ని సైతం లెక్కచేయకుండా దేశానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నతుడు సుందరయ్య అని ఆయన అన్నారు.ఈ రోజుల్లో కులాలను,మతాలను ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయాలకు పాల్పడుతున్న స్వార్థపూరిత రాజకీయ నాయకులను ప్రజలు గమనించాలన్నాడు.ప్రజల కోసం తన ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ని ఆదర్శంగా తీసుకొని ప్రజలు రాజకీయాల్లోకి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు మండల కమిటీ సభ్యులు చల్లా నాగేశ్వరావు ,షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్,రాజ బోయినసైదులు సురేష్ రవి పాల్గొన్నారు.

## రామయ్యా.. నేనున్నానయ్యా

**– సమస్య విన్నవించిన పద్మశ్రీ దరిపల్లికి.. మంత్రి పొంగులేటి అభయం**



ఖమ్మం రూరల్: "సారూ.. మా ఫంక్షన్ హాల్ అనుమతి విషయంలో మున్సిపల్ ఆఫీసోళ్ళు బాగా ఆలస్యం చేస్తన్నరు. మీరే చూడాలి.." అంటూ పద్మశ్రీ దరిపల్లి రామయ్య రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి విన్నవించగా... మంత్రి వెంటనే స్పందించి నేనున్నా.. అంటూ అభయమిచ్చారు. ఆదివారం రెడ్డిపల్లి లో ప్రజలతో మంత్రి సమావేశమవగా.. అక్కడికి వనజీవి రాగా.. "పెద్దాయనా.. రండి. ఇలా కూర్చోండి. మీ సమస్య ఏమున్నా నే పరిష్కరిస్తా. నువ్వేమీ దిగులు పడకు. అంటూ.. భరోసా ఇచ్చారు. ఆరోగ్యం ఎలా ఉంది..అంటూ ఆప్యాయంగా పలకరించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారులు సంతకం చేయాల్సి ఉందని రామయ్య కుమారుడు కనకయ్య, కోడలు సుధారాణి మంత్రికి వివరించగా.. తప్పక పని చెపిద్దాం, జాప్యం లేకుండా చూద్దాం అని అభయం ఇచ్చారు.

## పేదల అభ్యున్నతికి సుందరయ్య జీవితం అంకితం

**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....పేదలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని చలమాల విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండలంలో 5000 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఎం పార్టీ దేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. ఆదివారం గాయం తిరుపతి రావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ విఎం బంజర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమల విట్టల్ రావు మాట్లాడుతూ... నైజాం నవాబ్ కి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని సాగించి వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర సుందరయ్యదని అన్నారు. పెనుబల్లి మండలం లో 15 గ్రామాల్లో ప్రజలను సమీకరించి పోడు చేయించి పట్టాలిప్పించిన ఘనత ఎర్రజెండా దేనని అన్నారు. ప్రజలకు వైద్యం విద్యా అందించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం వలన పేదలు మరింత సంక్షోభంలో పడి కొట్టుమిట్టాడు తున్నారన్నారు. పేదల అభ్యుదయ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్న వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగా గిరిజాపతి, తాండ్ర రాజేశ్వరరావు, చలమాల నరసరావు, చిరంజీవి, కండే సత్యం, నాగమణి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి శ్రీవల్లి ని ఆశీర్వదించిన ప్రముఖులు...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే19)సింగరేణి మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి పాలిక శ్రీనివాస్, ఉష ల కూతురు శ్రీవల్లి ఓణిల వేడుక ఆదివారం కారేపల్లిలో జరిగింది.ఈవేడుకకు సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు,కే.ఉమావతి,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పాలిక లింగయ్య,బీఆర్ఎస్ నాయకులు పాలిక సారయ్య,ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఏపూరి లక్ష్మినారాయణ, సహాయకార్యదర్శి తేళ్ల శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు వార్త వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీనివాసరావు,బాదావత్ రాము, ముక్కా వెంకటేశ్వర్లు,బానోత్ బాలు,చిన్ని ప్రవీణ్,గుడెల్లి శ్రీనివాసరావు, జంగ నరేష్,కళ్యాణ్,ఆదెర్ల శంకర్,నాగరాజు, బయ్యా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళి అర్పించిన సీపీఎం




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఏలూరి భవన్ లో అబ్దుల్ నబి అధ్యక్షతన జరిగిన 39 వ వర్ధంతి సభలో సీపీఎం రాష్ట్ర నాయకులు బలుగూరి మధు పాల్గొని మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని వారు కొనియాడారు. మార్క్సిస్టు సైదాంతిక భావజాలం గల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని, సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనదనీ ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలనీ వారు కార్యకర్తలను కోరారు. ఆదివారం సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్లో,బస్తీ ఏరియాలలో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు,ఎం లక్ష్మీ, మరియా, ఆర్ బీ జే రాజు,తాండ్ర కాంతమ్మ, మమత, కే వెంకటమ్మ,రాంచందర్,హుస్సేన్, వైకుంఠం ,కోటమ్మ, సుజాత, నీలా నాగమణి,లక్ష్మీ,లక్ష్మణ్ ,రాము పాసీ,భద్రు,వెంకన్న, హబీబున్నిసా, మలేఖా, హుస్సేన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) గత 27 సంవత్సరాలుగా దమ్మపేట పట్టణంలో వేంచేసి భక్తుల పూజలను అందుకుంటున్న శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ క్రమంలోనే స్థానిక మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం నుండి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన దిశలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం తిరునాళ్ల మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారేను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కక్కిరాల రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చామర్తి గోపీశాస్త్రి, చిన్న శెట్టి రమేష్, చెన్నశెట్టి గోపి, పసుమర్తి చిన్నబాబు,తదితరులు పాల్గొన్నారు.

# 23న సింగరేణి ఉద్యోగుల పెన్షన్ అదాలత్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా లో పనిచేసిన ఉద్యోగులకు, మాజీ ఉద్యోగుల కు సంబంధించిన పెన్షన్,సి.యం.పి.ఎఫ్ సంభందిత సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 23(గురువారం)రోజున ఉదయం 11.00 గంటలకు లకు స్థానిక వై.సి.ఓ.ఎ. క్లబ్ నందు 'పెన్షన్ అదాలత్' కార్యక్రమము నిర్వహించబడుతుందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ సి.యం.పి.యఫ్.కొత్తగూడెం వారు హాజరవుతారని, ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు సకాలంలో హాజరై తమ పెన్షన్ మరియు సి.యం.పి.ఎఫ్ సంబందిత సమస్యలు ఏమైన ఉన్నట్లుయితే పరిష్కరించుకోనగలరని ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మండలపల్లి లో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..




దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –మండలపల్లి లోని గిరిజన బాలుర కళాశాల ప్రాంగణంలో ఎం పి ఎల్ క్రికెట్ లీగ్ సీజన్ సెవెన్ క్రికెట్ పోటీలను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆటలు ఆడటం వల్ల దేహదారుఢ్యం ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు ఈ క్రమంలోనే క్రీడాకారులకు గ్లౌజులు గార్డులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, చిన్న శెట్టి యుగంధర్, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, పగడాల రాంబాబు, చామర్తి గోపి శాస్త్రి, కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్, షేక్ పాషా, చిన్న శెట్టి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ప్రత్యేక సమావేశాన్ని జయప్రదం చేయండి - రమేష్ గౌడ్ విద్యాసాగర్.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించే పట్టభద్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలని పట్టణ పట్టభద్రుల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ములుగునూరి రమేష్ గౌడ్, గుమ్మడి విద్యాసాగర్ లు పిలుపునిచ్చారు.ఉమ్మడి ఖమ్మంబిఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) ఇల్లందుకు ఈనెల 20 న ఇల్లందుకు రానున్నారని వారు తెలిపారు. తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే పట్టభద్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఇల్లందు జేకే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సింగరేణి డిస్పెన్సరీ వద్ద సాయంత్రం 6 గంటలకు సమావేశం ఏర్పాటు చేశారని, సమావేశాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు.



# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ఇల్లందు (సూర్య మేజర్ న్యూస్)–గత శాసన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ నాయకులు ఎండి ఖాజా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లయితే తెలంగాణ ఉద్యమకారులకు నివాస స్థలంతో పాటు ఆర్థిక సహాయం చేస్తామని శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగ ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తాము అనేకసార్లు జైలు జీవితం గడిపామని, రాజకీయ పార్టీలన్నీ తమను చులకనగా చూసినప్పటికీ ఏమాత్రం ధైర్యం చేయకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ నాయకుల వివరాలను సేకరించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కాజా కోరారు.



# గూడ్స్ రైలు ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ఓ వ్యక్తిని గూడ్స్ రైల్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ శాంతినగర్ గ్రామ శివారులో రైలు పట్టాల దగ్గర అదే గ్రామానికి చెందిన వెంకటకృష్ణ( 35) ఆదివారం తెల్లారు జామున బహిర్భూమికి వెళ్తు రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో అతివేగంగా వస్తున్న గూడ్స్ రైల్ ఢీకొట్టడంతో కుడికాలు విరిగి తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ప్రధమ చికిత్స అందించిన అనంతరం కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



# ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

**-ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి**
**-భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -గత ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ఆదివారం పాల్వంచ పట్టణంలో కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త తుళ్లూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టా బద్దుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న జరగబోయే పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు నియోజకవర్గ పట్టభద్రులకు ఎంత అవసరమో తెలపాలని సూచించారు. జర్నలిస్టుగా



పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేశారని ఆయన వివరించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టబద్ధుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు విశ్వనాథం,కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి.కృష్ణ,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్,ఎల్ డీ ఎం బద్ది.కిషోర్, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా, ఐఎన్టియుసి జలీల్, ఎస్టీ నాయకులు భట్టు మురళి,ఎస్సీ నాయకులు రాము, జిల్లా,మండల నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**-ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పర్చాలి**
**-ఏజెన్సీ పల్లెలలో పోలీసులకు కుంబింగ్ నిలిపివేయాలి**
**-కందగట్ల సురేందర్ ఉప్పరబోయిన రాంమ్మూర్తి**




కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరి సుగుణ అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశములో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ ఉప్పరబోయిన రాంమ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ అనారోగ్యం వలన ఆసుపత్రికి వెళ్ళేందుకు ప్రయాణంలో ఉన్న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళనాయకులు కా..రాజన్న, జీవన్, దేవ్ రెడ్డిలతో పాటు మరొకరిని గత రాత్రి పోలీసులు వరంగల్ జిల్లా సరిహద్దుల్లో అక్రమంగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టాకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలి అని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రభుత్వాని డిమాండ్ చేస్తుందన్నారు . మా పార్టీ బలమైన ప్రజా పునాది కలిగిన ఉమ్మడి ఖమ్మం - వరంగల్ ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలు ప్రజలకు అండగా నిలబడిన మా పార్టీ ప్రతిఘటన దళాలను కూంబింగ్ పేరా వెంటాడుతూ నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏజెన్సీ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గత కొంతకాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రకటిత నిర్బంధాన్ని కొనసాగిస్తూ మా పార్టీని దెబ్బ తీయాలని ఉద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. అందులో భాగంగానే గత రెండు నెలల క్రితం మా పార్టీపై పూసపల్లి కుట్ర కేసు మోపారు. అందులో భాగంగానే గత రాత్రి అనారోగ్యంతో ప్రయాణంలో నిరాయుధులుగా ఉన్న మా పార్టీ దళ నాయకులు కామ్రేడ్ రాజన్న, జీవన్, దేవి రెడ్డి లతో పాటు మరొకరిని అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. వీరికి ఎలాంటి ప్రాణాహాన్ని తలపెట్టకుండా తక్షణమే కోర్టులో హాజరు పరచాలని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న కుంబింగ్ ను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మరోసారి తెలిపారు.

## ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలి

**బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయాలి.**




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలో ఉన్న ఏకైక ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలని, బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేస్తున్నారు. మండలం పూర్తిగా గిరిజన కుటుంబాలను నివసించే ఏజెన్సీ మండలం. మండలంలో 164 హ్యాబిటేషన్లు కలిగి సుమారు 60 వేలకు పైగా జనాభా కలదు. మండలంలో టేకులపల్లి, ముత్యాలంపాడు, బేతంపూడి, సులానగర్, కోయగూడెం, బొమ్మనపల్లి,గంగారం, కొప్పు రాయి , బోడు, తడకలపూడి ఇతర గ్రామపంచాయతీలతో కలిపి మొత్తము 36 గ్రామపంచాయతీలుగా రూపకల్పన చేశారు. మండల శివారి గ్రామాలైన సిద్ధారం, మోట్లగూడెం, బర్లగూడెం, జంగాలపల్లి తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు వైద్యశాలకు రావాలంటే సుమారు రాను, పోను 80 కిలోమీటర్లు వస్తుంది. 60 వేలకు పైగా ఉన్న జనాభాకు ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల సరిపోదని, ఉన్న వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సులానగర్ ప్రాథమిక వైద్యశాల కేవలము ప్రాథమిక చికిత్సకు మాత్రమే పనిచేస్తుందని, పూర్తి చికిత్స కోసం కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం తదితర పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది అంటున్నారు. ఈ పట్టణాలకు వెళ్లాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ,మండల పరిధిలో సివిల్ వైద్యశాల ఉంటే గిరిజనుల కుటుంబాలకు ఉపయోకారంగా ఉంటుందని అంటున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారిన గిరిజనులతలరాతలు మారట్లేదు అంటున్నారు. బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేస్తే గంగారము, కొప్పురాయి, బర్లగూడెం, కిష్టారం, లచ్చగూడెం తదితర పంచాయతీలకు చెందిన ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ప్రస్తుతం ఉన్న సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాలగా ఏర్పాటు చేస్తే ఖమ్మం, కొత్తగూడెం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు పరిశీలించి సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల కోసం, బోడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల కోసం ప్రయత్నం చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాల్వలు తీశారు... చెత్తకుప్పలు మరిచారు

**-30వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం అర్బన్ .సూర్య (మేజర్ న్యూస్ )-పట్టణ పరిధిలోని 30వ వార్డు మథురబస్తీ శ్రీరామ్ మెస్ లైన్ లో కాలువలు తీసి రోజులు గడుస్తున్నా ఇండ్ల ముందు వేసిన చెత్తకుప్పలను తీయడం మరిచారని,ప్రజలకు నిత్యం మంచినీటిని అందించడంలో విఫలం అవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం మథురబస్తీలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎన్నికలు రాగానే డబ్బుల కోసం పార్టీలు మారడంలో ఉన్న శ్రద్ధ వార్డుల్లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంలో లేదని విమర్శించారు.కొంతమంది ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు వార్డులో పని చేయాల్సిన పారిశు ధ్య కార్మికులతో ఇండ్లలో పనులు చేపించుకుంటున్నారని తద్వారా వార్డులో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు.గత ప్రభుత్వ హయంలో ప్రవేశపెట్టిన దళిత బంధు,డబుల్ బెడ్ రూం ఇళ్లు,పేదలకు ఖాళీ స్థలాల పంపిణీలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి కమీషన్లు దండుకొని అర్హత లేని వారికి సంక్షేమ పథకాలు వచ్చేలా చేశారని ఆరోపించారు.పూటకో పార్టీ మారి ప్రజాసమస్యలు గాలికి వదిలేసిన వారికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర శంకర్,దాసరి ధన్ సింగ్,జై సింగ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ నాయకులు పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ... పుచ్చలపల్లి సుందరయ్య బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించారన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించారన్నారు. తాను మరణిస్తూ కూడా తనకున్న ఆస్తులను సైతం పేదవాడికే చెందాలంటూ వీలునామా రాసి తుది శ్వాస విడిచారన్నారు. అంతటి మహా మూర్తి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కమిటీ సభ్యులు పెద్దిన్ని వేణు, రాయిరాజా, రామడుగు వెంకటాచారి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గోగుల తిరుమలయ్య, సభ్యులు దాసరి సీతారాములు, మహిళా సంఘం నాయకురాలు చైతున్ బేగం, అబ్దుల్ రహిమాన్, పోట్రూ భద్రరావు, కాక హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**-పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ ను నియమించాలి**

**-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఏర్పాటైన బాసర ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. 10 వ తరగతి ఫలితాలు విడుదలై 20 రోజులు గడిచిందని, మరో 20 రోజుల్లో నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నా , నేటి వరకు అధికారులు అడ్మిషన్ల ఊసెత్తకపోవటం పలు అనుమానాలు తావిస్తుందన్నారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ నియమించకపోవడంతో, విద్యా వ్యవస్థ, పరిపాలన గాడి తప్పిందని, విద్యార్థుల బోజనంలో పురుగులు రావటం, పలుమార్లు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవ్వటమే కాకుండా ట్రిపుల్ ఐటి ముందు ధర్నాలు చేసిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ ను నియమించడంతో పాటు, అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళి, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాల శౌరి, కోనేరు చిన్ని, భూక్య దాస్రు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలకేంద్రంలోని హై స్కూల్ సెంటర్ లో తోట బాబు-ప్రమీల దంపతుల ప్రథమ పుత్రిక చి" దివ్య శ్రీ పుష్పలంకరణ వేడుకలో ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవిబాబు, జగదీశ్, తదితరుల పాల్గొన్నారు.



## రాకేష్ రెడ్డి గెలుపు కోసం నేడు ఇల్లందులో కేటీఆర్ సభ

**- స్థల పరిశీలన చేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు నేడు ఇల్లందు లో సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ శాసన సభ్యురాలు జెకె కాలనీ సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ ను ఎంపిక చేసి పనులను పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా తమ నేత కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని హరిప్రియ అన్నారు. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపించాలని కోరారు. నేడు జరిగే కేటీఆర్ సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పట్టబద్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు దిండిగాల రాజేందర్, శిలువేరి సత్యనారాయణ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, కౌన్సిలర్ జే కే శ్రీను, టేకులపల్లి నాయకులు లక్కినేని సురేందర్,టీబీజీకేఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, ఎస్కే నభి, ఖమ్మంపాటి రేణుక, బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్, గి న్నారపు రాజేష్, గీ న్నారపు మహేందర్, తదితరులు ఉన్నారు.



## మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళి, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాల శౌరి, కోనేరు చిన్ని, భూక్య దాస్రు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

**దేవుడు ఎప్పుడు మన ఆపి తాగేది కాదు అని మీరు చెప్పింది**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకుపోవాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం బూర్గంపాడు మండల కేంద్రంతో పాటు సారపాకలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మళ్లీ కులవ్యవస్థ ఉద్యమిస్తుందని, పుచ్చలపల్లి కులనిర్మూలనకు అనేక ప్రజాసంఘాలతో పోరాటాలు చేసి ప్రజలు ఐక్యంగా ఉండాలని ఉద్యమించారన్నారు. కార్మికులు, రైతులు, చిన్నచితకా వ్యాపారులు అందరూ కలిసి పెట్టుబడి వ్యవస్థపై పోరాటం చేయాలని, సామాన్య ప్రజలు ఐక్యతతో ఉద్యమించి బలాన్ని పెంచుకునే సమయంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజిని, బయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య, శ్యామల అజయ్కుమార్, కొమర్రాజు సత్యనారాయణ, చంద్రావు, ఎస్ కె.హుస్సేన్, ఎస్కె. అబ్బగార్, బత్తుల గోపాలరావు, ఎస్కే.పాషా, సురేష్, యాకోబ్, దమయంతి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# తుదిశ్వాస వరకు ప్రజా శ్రేయస్సుకోసం పరితపించిన బందెల నర్సయ్య

**-నర్సయ్య ఆశయాల సాధనకు పునరంకితం కావాలి**
**-కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**
**-సంతాప సభలో ఘననివాళు లర్పించిన నేతలు**





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- ఎద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, కార్మికవర్గ శ్రేయస్సుకోసం తుదిశ్వాస వరకు పరితపించిన బందెల నర్సయ్య అన్నివర్గాలకు ఆత్మీయ నేతగా చిరస్థాయిగా నిలిచిపోతాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వర్కర్స్ యూనియన్ సీనియర్ నేత బందెల నర్సయ్య సంతాప సభ ఆయన స్వగృహం రుద్రంపూర్లో ఆదివారం జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు బందెల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ వర్కర్స్ యూనియన్ దివంగత నేత యూనియన్ కొమురయ్య అనుచరుడిగా సింగరేణి కార్మికవర్గానికి ఎనలేని సేవలందించాడని, సిపిఐ, ప్రజా సంఘాల భాద్యుడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారించిన ఘనత బందెలకు దక్కుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు అనునిత్యం కృషి చేశాడని కొనియాడారు. ప్రజా, కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించే నర్సయ్యను కోల్పోవడం ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. పార్టీ, ప్రజాసంఘాల్లో నాయకుడిగా కొనసాగుతూ నిస్వార్థంగా సేవలందించారని, నిరాడంబరుడుగా నర్సయ్య జీవితం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదర్శమన్నారు. ఇలాంటి మహానేతను కోల్పవడం బాధాకరమని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని నేటితరం నాయకులు, కార్యకర్తలు ప్రజా జీవితానికి అంకితం కావడం ద్వారా పార్టీని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిహెచ్ పీఎస్ రాష్ట్ర నాయకులు మారుపాక అనిల్, ఏసురత్నం, లక్ష్మణ్, సుధాకర్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, లక్ష్మికుమారి, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, డి శంకర్, రామంజనేయులు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, సీపీఐ నాయకులు డి శేషయ్య, వి.మల్లికార్జున్ రావు, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, జి వీరస్వామి, కె జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ప్రచారంలో భాగంగా కెటిఆర్ రాక..



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-మే 27వ తేదీ జరగబోయే ఎం ఎల్ సి ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎంఎల్సి ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్తగూడెం రానున్నరన్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు ఉదయం పట్టభద్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి కొత్తగూడెం నియోజకవర్గ పట్టభద్రులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, ఏంపిపి బాధవత్ శాంతి, అన్వర్ పాషా, ప్రసాద్, వాసు, శ్రీను, విజయ్, నర్సింహా, యాకుబ్, అంబుల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో భారీగా చేరికలు



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలంలోని రేగళ్ల ఉమ్మడి గ్రామపంచాయతీ నుండి వివిధ పార్టీల వారు ఆదివారం సిపిఐ లో చేరారు .కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా సారథ్యంలో రేగళ్ల రాంబాబు అధ్యక్షతన రేగళ్ల ఉమ్మడి గ్రామపంచాయతీకి చెందిన మలకం కృష్ణయ్య, సారబోయిన రాంబాబు, చిట్లూరి శ్రావణ్ కుమార్, కళ్యాణ్ వినోద్ మరిదు బిక్షపతి,ముక్కెర లక్ష్మయ్య, పారిపర్తి అశోక్, బొమ్మ ప్రసాద్, యాకూబ్ కంబాలపల్లి రవి మరో 50 కుటుంబాలు చేరడం జరిగింది ఈ సందర్భంగా వారందరినీ సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు . సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్ ఉన్నారు .



# అనుమతులు లేని అక్రమ కట్టడాలని తొలగించాలి..

**-మురికి నీరు ప్రవహించే చోట మినీ వాటర్ ప్లాంట్ మాకు వద్దు..**
**-అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతాం... మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి**







కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఎన్నో ఏళ్లుగా పోరాడి ప్రభుత్వ స్థలాలను రక్షించుకుంటూ, సంరక్షిస్తుంటే మినీ వాటర్ ప్లాంట్ పేరుతో నిర్మాణం చేపట్టడం సరికాదని మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి పేర్కొన్నారు. 24వ వార్డుకు చెందిన ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ వార్డు ప్రజలను, మున్సిపల్ అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి మారిందన్నారు. నిర్మాణాలతోపాటు బోరును సైతం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం ఇందులో కొసమెరుపుగా కనిపిస్తుంది.1975 టౌన్ ప్లానింగ్ ప్రకారం 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు జరగాల్సి ఉండగా వాటిని సైతం లెక్కచేయకుండా నిర్మాణాలు ఎలా చెపడతారని, గతంలో కాలువలు, రోడ్ల విస్తరణ పేరుతో తమ ఇండ్లను అధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకం సంభవించాయని వాటిని అరికట్టేందుకే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడుకుంటూ వస్తున్నామని రోడ్డు విస్తరణ పనుల్లో వార్డ్ ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం కలగకుండా ఉండడం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించే విధంగా ఉద్యమం చేద్దాం అనుకునే క్రమంలో నిర్మాణాలు చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఈ నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే వార్డు ప్రజలతో కలిసి సోమవారం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఆమె తెలిపారు. ఇదే విషయంపై కొత్తగూడెం ఎమ్మెల్యే దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లగా ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సంబంధిత అధికారులకు వెంటనే వీటిపై విచారణ జరిపి నిర్మాణాలపై ఆంక్షలు విధించాలని ఎమ్మెల్యే అన్నారన్నారు. ఇదే విషయంపై 24వ వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులను ఆరా తీయగా బోరు కోసం నిర్మిస్తున్న రూముకు మేము ఎటువంటి అనుమతి ఇవ్వలేదు అంటూ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చెప్పారు అంటూ ఇక్కడ ఉన్న స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ పరిస్థితులను అర్థం చేసుకొని 24వ వార్డులో ఏర్పాటు చేస్తున్న మినరల్ ప్లాంటును మరొక ప్రాంతానికి మార్చవలసిందిగా కోరుతున్నారు.

# పట్టభద్రుల కోసం పోరాడిన వ్యక్తిని ....గెలిపించండి





**– ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–కాకతీయ యూనివర్సిటీలో వైస్ ఛాన్సర్ చేసిన అవినీతి అక్రమాల పై తాను రాజీలేని పోరాటం చేశానని, పట్టభద్రులు గుర్తించి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని అభ్యర్థి బక్క జడ్సన్ కోరారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలపై ఎన్నో పోరాటాలు చేస్తూ నిరుద్యోగుల సమస్యల పట్ల అనేక కార్యక్రమాలను నిరసనలకు చేస్తూ ప్రభుత్వ కుంభకోణాల పై రెండు వందలకు పైగా కేసులు నమోదు చేయించి ఎన్నో ఫిర్యాదులు చేసి ప్రజాస్వామ్య యుతంగా ప్రశ్నించే గొంతుకగా పోరాడానని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ అనేది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక తలమాణికంలా ఉన్నటువంటి ప్రభుత్వ యూనివర్సిటీలో కేయు విసి అవినీతి అక్రమాలపై యూనివర్సిటీలో పలు విభాగాలలో జరిగినటువంటి అక్రమాలపై రాష్ట్ర గవర్నర్‌కి, వివిధ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేస్తే నాటి నుండి పట్టించుకోకుండా ఈ ఎన్నికలలో కేవలం ప్రభుత్వం ఒక నాటకీయంగా కేయూ వీసీ పై చర్యలకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాలు జారీ చేయడం విద్యావంతులు, యువకులు, గ్రాడ్యుయేట్స్ అందరూ గమనించాలని కోరారు. ఇలాంటి అన్యాయాలను అరికట్టాలంటే నాలాంటి ప్రశ్నించే గొంతుక మండలిలో గ్రాడ్యుయేట్స్ తరఫున ఉండడానికి అందరి సహాయ సహకారాలు అవసరమని తెలియజేస్తూ ప్రశ్నించే గొంతుకనయిన నన్ను బలపరచాలని బక్క జడ్సన్ కోరారు.

## సకల జనులకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు కావాలి - డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– ప్రపంచంలోని సకల జనులకు చిరంజీవి ఆంజనేయ స్వామి ఆశీస్సులు కావాలి అని డిసిఎంఎస్ ఛైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు హేమ్లా తండాలోని శ్రీ అభయాంజనీయస్వామి దేవాలయంలో దీక్ష పొందిన ఆంజనేయ దీక్షా పరులచే భజనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ అందరి దైవం ఆంజనేయ స్వామి అనీ, నిత్యం ఆయనని అందరూ కొలవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమం లో బాలాజీ నాయక్, నరసింహారావు, నూనావత్ వేణు, తేజవత్ రమేష్, సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ ఆదేశముల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

**–ఈ నెల 23 న దేవాలయంలో చండీహోమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" ఈనెల 23 తేదీన నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ తెలిపారు. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెనని తెలిపారు. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడునన్నారు. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడునని, హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెనని తెలిపారు. పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించాలన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, ఎంపీపీ



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ఆమెర్ద గ్రామంలో ఇరుగు పెద్ద నర్సయ్య, అలివేలు దంపతుల కుమారుడు ప్రశాంత్, కీర్తి ల వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.ద

పట్టభద్రులు ప్రభుత్వానికి ఓటుతో మద్దతివ్వాలి

## ప్రజాసేవే మా కర్తవ్యం...

**అహర్నిశలు ప్రజల కోసం కష్టపడే తత్వం మాది...**

**ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ పనినైనా మేము వ్యతిరేకిస్తాం..**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్):



ప్రజాలకు సేవ చేయడం ఒక కర్తవ్యంలా భావిస్తానని అహర్నిశలు ప్రజల కోసం కష్టపడే తత్వం నాదని 24 వ వార్డు కౌన్సిలర్ సత్యబామా అన్నారు. ప్రస్తుతం మినరల్ వాటర్ స్కీం పై వస్తున్న తప్పుడు ప్రచారాలు సరైనవి కాదని అధికారుల అనుమతితో బోరును ఏర్పాటు చేయడం జరిగిందని నీటి సమస్యను నివారించడం కొరకు మినీ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి సుమారు 230 కుటుంబాలకు నీటి సమస్యను తీర్చాలనుకున్న మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఇంతలో వాటిపై వస్తున్న వార్తలు అవాస్తవమని ఆమె పేర్కొన్నారు. బోర్ వేసే క్రమంలో అందరి సమక్షంలోని నిర్మించామని అదే సమయంలో అక్కడున్న వారందరు దాతగా నన్ను భావించారన్నారు. మాకు ఎవరితోనూ తగాదాలు లేవని నాపై తప్పుడు ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిన్నెరసాన్ని నీటి సమస్యను తీర్చడం కర్తవ్యంల భావించి మినీ వాటర్ స్కీం ఏర్పాటు చేస్తూ ఒకరు, ఇద్దరు వార్డు ప్రజలకు ఉపాధి కూడా లభిస్తుందని అనుకున్న క్రమంలో ఇలాంటి వార్తలు బాధకు గురిచేస్తున్నాయన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్మాణం కలిగి ఉంటే తక్షణమే నివారణ చర్యలు తీసుకుంటామని అదే విధంగా రోడ్డు నిర్మాణానికి వాటర్ ప్లాంట్ అడ్డువస్తే వాటిని తీసేయడానికి కూడా మేము సహకరిస్తాం అన్నారు.

## ప్రచారంలో దూసుకు వెళ్తున్న తీన్మార్ టీం..



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–పట్టబద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న టీం ప్రచారంలో దూసుకువెళుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ నిట్ట సుదర్శన్ తన టీమ్ తో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తిరుగుతూ పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరుతున్నారు. మల్లన్న అధికార పార్టీలో ఉన్నాడు కాబట్టి పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడానికి సులువుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్సీఎన్నికల ఇంచార్జ్ , దాట్ల శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**–రియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు రజాక్**

కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్లు అందరూ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సెంట్రల్ కమిటీ మెంబర్ విప్లవ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, నాయకులు సిడి రమేష్,అస్లాం,పాష, మల్లేష్, విజయ్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

